క్లుప్తంగా

ఆట వస్తువులు బహూకరణ



రేపల్లె రూరల్: మదర్‌థెరిస్సా మహిళా యునెస్కో క్లబ్ ఆధ్వర్యంల్లో రేపల్లె పట్టణంలోని ఓల్డ్‌టౌన్ శ్రీ రామకృష్ణ విద్యానిలయానికి దాసరి స్వతంత్ర ప్రసాద్ జ్ఞాపకార్థం రూ.10వేల విలువైన ఆట వస్తువులను క్లబ్ డైరెక్టర్ దాసరి ఝాన్సీలక్ష్మి మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం జ్యోతి, పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు కాశీపల్లి ఈశ్వరరావు, తూనుగుంట్ల పాండురంగారావు, క్లబ్ సభ్యులు షేక్ అస్మా, విజయభారతి పాల్గొన్నారు.

మార్చురీ బాక్స్ అందజేత



భట్టిప్రోలు: భట్టిప్రోలు అపర కర్మశాల సత్రానికి గ్రామానికి చెందిన బూర్లె త్రిశూలపాణీరావు జ్ఞాపకార్థం సతీమణి సుగుణవతి, కుటుంబ సభ్యులు రూ.65 వేలు వ్యయం చేసే మార్చురీ బాక్సును మంగళవారం అందజేశారు. సత్రం కమిటీ నిర్వాహకుడు తూనుగుంట్ల సాయిబాబాకు బాక్సును అప్పగించారు. ఆయన దాతలకు ధన్యవాదాలు తెలిపారు. విజయ్‌కుమార్, కిరణ్‌కుమార్, కన్యకాదేవి పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణ బాధ్యత ప్రభుత్వాలది



తెనాలిఅర్బన్: భారత రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని సీపీఎం జిల్లా కార్యదర్శి కొల్లిపర బాబుప్రసాద్ పేర్కొన్నారు. సీపీఎం ఆధ్వర్యంలో రైల్వేస్టేషన్ ఎదురుగా ఉన్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద మంగళవారం ఆందోళన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజ్యాంగానికి ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. పౌరుల హక్కులు, విధులకు భంగం కలగకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వం ఉందని చెప్పారు. కార్యక్రమంలో సీపీఎం నాయకుడు ములకా శివసాంబిరెడ్డి, షేక్ హుస్సేన్‌వలీ, పి.జోనేష్, కె.రవికుమార్, ఎం.సాంబశివరావు, వై.లక్ష్మణరావు, ఎస్.సుబ్రమణ్యం, దుర్గాప్రసాద్, ఫణీంద్ర, సుధాకర్, ఎం.వెంకటేశ్వర్లు, ఉమామహేశ్వరరావు, ఆర్.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కార్మిక చట్టాలను సక్రమంగా అమలు చేయాలి

తెనాలిఅర్బన్: కార్మిక చట్టాలను సక్రమంగా అమలు చేయాలని మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ తెనాలి ప్రధాన కార్యదర్శి మంగళగిరి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం మున్సిపల్ కార్యాలయం ఎదురు ఉన్న గాంధీ విగ్రహం వద్ద కొద్దిసేపు ఆందోళన నిర్వహించారు. కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం గాంధీజీ విగ్రహానికి వినతిపత్రాలు తగిలించారు. కార్యక్రమంలో షేక్ మస్తాన్‌వలీ, రాచూరి వెంకటేశ్వర్లు, సుధాకర్, మరియమ్మ, మాధవి, సునీత, గౌరి, శారమ్మ, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు మిఠాయిలు పంచుతున్న ఆర్డీవో పార్థసారథి



కొల్లూరు పోలీస్ స్టేషన్‌లో స్వాతంత్య్ర వేడుకల్లో ఎస్‌ఐ రాజ్యలక్ష్మి, సిబ్బంది



ఎంపీడీఓ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేసిన ఎంపీపీ మోహన్, అధికారులు



చెరుకుపల్లి పోలీస్ స్టేషన్‌లో జెండా వందనం చేస్తున్న ఎస్సై సురేష్, సిబ్బంది



మండల పరిషత్ కార్యాలయంలో జెండా ఎగుర వేసిన అమర్తలూరు ఎంపీపీ నరేంద్ర

77 వసంతాల స్వేచ్ఛా విహంగం

భరత మాతకు స్వేచ్ఛావాయువు అందించి నేటికి 77 వసంతాలు. బ్రిటీష్ పాలకుల బానిస సంకెళ్లు తెంచి, స్వాతంత్య్ర భారతావని సేచ్ఛా విహంగాలతో అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది. స్వాతంత్య్ర సంగ్రామంలో ఎంతో మంది అమరులయ్యారు. వారి త్యాగాలను స్మరించుకుంటూ, త్రివర్ణ పతాకానికి గౌరవ వందనం ఇస్తూ.. బాపట్ల, రేపల్లె, వేమూరు నియోజకవర్గాల్లో స్వాతంత్య్ర దినోత్సవాలు ఘనంగా జరిగాయి. ప్రభుత్వ, ప్రైవేట్, రాజకీయ పార్టీల కార్యాలయాలు, పాఠశాలలు త్రివర్ణ శోభితంగా మారాయి. జాతీయ జెండాను ఎగురవేసి, జాతీయ గీతం ఆలపించి..ఒకరికొకరు స్వాతంత్య్ర దినోత్సవ శుభాకంక్షలు తెలుపుకుంటూ..మిఠాయిలు పంచుకున్నారు.

- ఘనంగా స్వాతంత్య్ర వేడుకలు
- వాడవాడలా రెపరెపలాడిన మువ్వన్నెల జెండా
- త్రివర్ణ శోభితంగా ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలలు
- స్వాతంత్య్ర సమర యోధుల త్యాగాల స్మరణ
- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు





విశ్వశాంతి హైస్కూల్‌లో చిన్నారుల ప్రదర్శన



జాతీయ నాయకుల వేషధారణలో చిన్నారులు

రేపల్లె: వైఎస్సార్ సీపీ నియోజకవర్గ నాయకుడు మోపిదేవి రాజీవ్ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన స్వాతంత్య్ర వేడుకల్లో పాల్గొన్నారు. జాతీయ జెండాను ఎగురవేసి, జెండా వందనం గావించారు. పార్టీ పట్టణ కన్వీనర్ గడ్డం రాధాకృష్ణమూర్తి, మున్సిపల్ చైర్‌పర్సన్ కట్టా మంగ, వైస్‌చైర్మన్‌లు గుజ్జర్లమూడి ప్రశాంత్‌కుమార్, తూనుగుంట్ల కాశీవిశ్వనాథగుప్త తదితరులు పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయ ఆవరణలో చైర్‌పర్సన్ కట్టా మంగ, కమిషనర్ విజయసారథి, ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీవో పార్థసారథి, తహసీల్దారు డి.మల్లికార్జునరావు, ఎంపీపీ పెనుమాల సుశీల, ఎంపీడీవో శివపార్వతి, డీఎస్పీ టి.మురళీకృష్ణ, ఎస్‌ఐ అబ్దుల్ రజాక్, ఎస్‌ఐ శివప్రసాద్ తమ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగుర వేశారు.

కొల్లూరు : కొల్లూరు పోలీసు స్టేషన్‌లో ఎస్‌ఐ జి.రాజ్యలక్ష్మి జాతీయ జెండాను ఎగురవేశారు. జెడ్పీటీసీ చొప్పర సుబ్బారావు, వైస్ ఎంపీపీ మురాల రాంబాబు పాల్గొన్నారు.

చుండూరు(వేమూరు): చుండూరు ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ జాలాది రూబేను జాతీయ జెండా ఎగుర వేశారు. ఎంపీడీవో సుగుణమ్మ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అమర్తలూరు(వేమూరు): అమర్తలూరు ఎంపీపీ నరేంద్ర మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగుర వేశారు. మహాత్మా గాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు. జెడ్పీటీసీ మూల్పూరు లావణ్య, ఎంపీటీసీ సుమలత, ఎంపీడీవో సుభానీ, తహసీల్దారు మేహర్, ఎంఈఓ కనపాల రమేష్ పాల్గొన్నారు.

వేమూరు: ఎంపీపీ యల్లమాటి మోహన్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఎగురవేశారు. తహసీల్దారు శ్రావణ్‌కుమార్, సీహెచ్‌సీ సూపరింటెండెంట్ డాక్టర్ డీవీకే హరిణి, రూరల్ సీఐ వెంకటేశ్వరరావు తమ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. జెండా వందనం గావించారు. జెడ్పీటీసీ హేమలత, వైస్ ఎంపీపీ షేక్ బాజీ, సొసైటీ అధ్యక్షుడు భాను ప్రకాశ్, ఎంపీడీవో శ్రీనివాసరావు పాల్గొన్నారు.

చెరుకుపల్లి: మండల ఎస్‌ఐ సురేష్, తహసీల్దారు వెంకటేశ్వర్లు, ఎంపీపీ మత్తి దివాకర రత్న ప్రసాద్, సబ్ రిజిస్ట్రార్ భీమాభాయి తమ కార్యాలయాల్లో స్వాతంత్య్ర వేడుకలు నిర్వహించారు. జాతీయ జెండాను ఎగురవేసి, జెండా వందనం గావించారు.

నగరం: ఎంపీపీ చింతల శ్రీకృష్ణయ్య స్థానిక ఎంపీడీఓ, తహసీల్దారు కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. తహసీల్దారు కార్యాలయంలో ప్రతిభ కనబర్చిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. పోలీస్ స్టేషన్లో ఎస్‌ఐ రామకృష్ణ, సీహెచ్‌సీలో డాక్టర్ రత్నకుమారి, ఎస్వీఆర్‌ఎం కళాశాలలో ప్రిన్సిపల్ అనగాని హరికృష్ణ, ఎంఈవో హరిబాబు తన కార్యాలయంలో స్వాతంత్య్ర వేడుకలు నిర్వహించారు.

కర్లపాలెం: ఎంపీపీ యారం వనజ, తహసీల్దారు జి.కేశవ నారాయణరావు తమ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేసి, జెండా వందనం గావించారు. జెడ్పీటీసీ సభ్యుడు పిట్ల వేణుగోపాల్ రెడ్డి, వైస్ ఎంపీపీలు పి.సుబ్బారావు, కాగిత బుల్లియ్య పాల్గొన్నారు.

పిట్టలవానిపాలెం: బాపట్ల జిల్లా వైఎస్సార్ సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు యేట్ర అశ్వినిరెడ్డి పిట్టువారిపాలెం గ్రామంలో జరిగిన స్వాతంత్య్ర దినోత్సవాల్లో పాల్గొన్నారు. జాతీయ పతాకాన్ని ఎగురవేసి, జాతీయగీతం పాడారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ శేషమాంబ, ఈవోపీఆర్డీ కె.పద్మజ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎంఈఓ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. చందోలు పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ రాజశేఖర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.



నిజాంపట్నం: తహసీల్దారు నెహ్రూబాబు స్థానిక కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేశారు. రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు. నిజాంపట్నం పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ రమేష్, అడవులదీవి పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ వెంకటరవి స్వతంత్య్ర వేడుకలు నిర్వహించారు. జాతీయ జెండాను ఎగురవేశారు.

రేపల్లె: పిరాట్లంక గ్రామం పంచాయతీ కార్యాలయం వద్ద స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. సర్పంచ్ కమతం రమాదేవి జాతీయ జెండాను ఎగురవేశారు. సచివాలయ కార్యదర్శి గాదె మణి విజయబాబు, వార్డు సభ్యులు తమ్మా నాగకుమారి, బర్మా చినవెంకటేశ్వర్లు, కమతం గోపి, కమతం బ్రహ్మారావు, కోటా సుబ్రహ్మణ్యం, మాజీ ఉపసర్పంచ్ నాయుడు వీరలక్ష్మి పాల్గొన్నారు.

బాపట్ల అర్బన్: స్వాతంత్య్రం కోసం ఎన్నో త్యాగాలు చేసిన అమరవీరులను స్మరించుకుంటూ ముందుకు పోవాలని మాజీ కౌన్సిలర్ కాగిత యజ్రయ్య పేర్కొన్నారు. స్వాతంత్య్రం దినోత్సవం సందర్భంగా వైఎస్సార్ సీపీ కార్యాలయంపై మంగళవారం జాతీయ జెండాను ఆయన ఎగురవేశారు. మహాత్మాగాంధీ విగ్రహానికి నివాళులర్పించారు.

భట్టిప్రోలు: స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించారు. కోళ్లపాలెం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గ్రామానికి చెందిన సీలా నాగరాజు నగదు, నోట్ పుస్తకాలు, స్టేషనరీ అందజేశారు. భట్టిప్రోలులోని వివేకానంద విగ్రహ సాధన కమిటీ ఆధ్వర్యంలో స్వాతంత్య్ర యోధుల విగ్రహాలకు పూల మాలలు వేసి, నివాళులర్పించారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని జిల్లా కమిటీ సభ్యుడు జి.బాలాజీ ఎగురవేశారు. వేమూరు నియోజకవర్గ కార్పెంటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కోడూరు వెంకటేశ్వరావును ఎంపీపీ దావూరి వెంకట లలిత కుమారి సత్కరించారు. విశ్వశాంతి హైస్కూల్‌లో చిన్నారుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. వాసవి క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. భట్టిప్రోలు–అద్దేపల్లి ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్య్రదినోత్సవం నిర్వహించారు.



రేపల్లె వైఎస్సార్ సీపీ కార్యాలయంలో జాతీయ జెండా ఎగుర వేస్తున్న మోపిదేవి రాజీవ్



జాతీయజెండాకు సెల్యూట్ చేస్తున్న నిజాంపట్నం తహసీల్దారు నెహ్రూబాబు



పిట్టువారిపాలెంలో జాతీయ నాయకులకు యేట్ర అశ్వినీ రెడ్డి , అధికారుల నివాళి



వైఎస్సార్ సీపీ కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న మాజీ కౌన్సిలర్ యజ్రయ్య



మెమెంటో అందజేస్తున్న ఎంపీపీ లలితకుమారి

హామీలు విస్మరించే నాయకులను నమ్మొద్దు

- రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున
- జంపని గ్రామంలో 'గడప గడపకు మన ప్రభుత్వం'

జంపని(వేమూరు): ఎన్నికలకు ముందు హామీలిచ్చి, అనంతరం వాటిని విస్మరించే నాయకులను నమ్మొద్దని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున అన్నారు. జంపని గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మంగళవారం ఆయన నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. గత టీడీపీ ప్రభుత్వం డ్వాక్రా రుణాలు మాఫీ చేస్తామని చెప్పి, అక్క చెల్లెమ్మలను మోసం చేసిందని విమర్శించారు. ఇప్పుడు ఎన్నికల ముందు మళ్లీ తప్పుడు హామీలిచ్చి మోసం చేయటానికి చంద్రబాబు నాయుడు సిద్ధంగా ఉన్నారని మంత్రి నాగార్జున ఆరోపించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల హామీలన్నీ అమలు చేశారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో డేవిడ్ విజయకుమార్, మేరుగ చందన్‌నాగ్, ఎంపీపీ యల్లమాటి మోహన్, సొసైటీ అధ్యక్షుడు గాజుల భానుప్రకాశ్, పార్టీ మండలాధ్యక్షుడు బొల్లిముంత ఏడుకొండలు, గ్రామాధ్యక్షుడు షేక్ బుజ్జి, వైఎస్ ఎంపీపీ షేక్ బాజీ, ఎంపీటీసీ అల్లూరు యోనా, మాజీ ఎంపీటీసీ తాడిబోయిన అంకమ్మరావు, మార్కెట్ యార్డు వైస్ చైర్‌పర్సన్ షేక్ ఖాజాబీ, మూల్పూరు రాజేష్, అలపర్తిరవి, గవని ఉషారాణి, మహ్మద్ అలీఖాన్, నాదెండ్ల సురేష్, శెట్టి సాంబయ్య, బి.తిరుపతయ్య, షేక్ మౌలాలీ, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మహిళకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న మంత్రి మేరుగ నాగార్జున



ఆలోచింపజేసేలా..

బాపట్ల పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన స్వాతంత్య్ర వేడుకల్లో విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. దిశా పోలీసులు ప్రదర్శన, మహిళా భద్రతపై ఇచ్చిన ప్రదర్శన ఆలోపించజేసింది..







మణిపూర్‌లో శాంతి నెలకొల్పాలి

తెనాలిఅర్బన్: మణిపూర్‌లో శాంతి నెలకొల్పే విధంగా కేంద్రం చర్యలు తీసుకోవాలని హోసన్నా ప్రేయర్ మినిస్ట్రీస్ నిర్వాహకులు బ్రదర్ సాల్మన్ కోరారు. మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మణిపూర్‌లో క్రైస్తవులపై దాడుల చేయడం బాధాకరమన్నారు. దాడులకు పాల్పడిన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అమరావతి ఫ్లాట్స్‌లోని హోసన్నా ప్రేయర్ మినిస్ట్రీస్ నుంచి ప్రారంభమైన శాంతి ర్యాలీ స్టేడియం మీదుగా చెంచుపేట, గవర్నమెంట్ హాస్పటల్ తదితర ప్రాంతాల్లో కొనసాగింది. పలు కూడలిలలో పాస్టర్లు, క్రైస్తవులు రోడ్లపై శాంతి కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు.



ర్యాలీలో మాట్లాడుతున్న బ్రదర్ సాల్మన్